'సంబంధానుభూతి మాసము' 22.06.2016

# భగవంతుడు నా సద్గురువు

**1. నషా –** భగవంతుడు నా పరమ సద్గురువు.

– జన్మజన్మలుగా నేను సద్గతి కోసం దాహార్తితో హద్దు యొక్క గురువులను ఆశ్రయించాను, కానీ ఉన్నతంగా వెళ్ళే బదులుగా క్రిందికే దిగజారుతూ వచ్చాను... బాబా ఇప్పుడు సద్గురువు అయ్యి నాకు సహాయం చేస్తున్నారు... పవిత్రత మరియు సర్వ శక్తులను వరదానం రూపంలో నాకు ఇచ్చి నన్ను సంపన్నంగా చేసారు... బాబా, ఇప్పుడు నేను మీ శ్రీమతంపై నడిచి, పూర్తి ప్రపంచానికి మీ సత్య పరిచయాన్ని ఇచ్చి, ముక్తి జీవన్ముక్తి దారిని చూపిస్తాను...

**2. యోగాభ్యాసం –**

1. కళ్ళు తెరవగానే సద్గురువు బాబా నుండి వరదానాలు తీసుకోవాలి.
2. రోజంతా గంటకు ఒకసారి వతనంలో బాప్‌దాదా వద్దకు వెళ్ళి వారికి పూర్తి సమాచారాన్ని వినిపించి, ప్రతి విషయం కోసం శ్రీమతాన్ని తీసుకుని తిరిగి క్రిందికి రావాలి...
3. నేను మాస్టర్ సద్గురువును, శివాలయాలు మరియు దేవీదేవతల మందిరాలలోని శిఖరంపై స్థితి అయ్యి సాధు సన్యాసులు, భక్త ఆత్మలకు ముక్తి జీవన్ముక్తిని వరదానంగా ఇస్తున్నాను...

**3. ధారణ - సత్యత**

– పరమ సద్గురువు యొక్క హృదయాన్ని సత్యత–స్వచ్ఛతతోటే జయించగలము. ఎవరి లోపల అయితే మలినం ఉంటుందో వారు సద్గురువు కృప నుండి వంచితమవుతారు. ఎవరైతే సత్యపథంపై నడుస్తారో వారిపైననే సద్గురువు యొక్క వరదానాలు వర్షిస్తాయి. కనుక, మనం సత్ సంకల్పం, సత్ వచనం మరియు సత్‌కర్మధారులుగా అవుదాము.

**4. చింతన -**

– పరమ సద్గురువు శ్రీమతం రూపంలో మనకు ఏమేమి ఆజ్ఞలు ఇచ్చారు?
– మనసా–వాచ–కర్మణ కోసం శ్రీమతం ఏమిటి?
– దినచర్య కోసం శ్రీమతం ఏమిటి?
– నేను ఈ శ్రీమతాలను ఎంతవరకు పాటిస్తున్నాను?
– సద్గురువు శ్రీమతాన్ని ప్రాక్టికల్‌లోకి తీసుకురావడం కోసం నేను ఏమి చేస్తాను?

**5. కర్మయోగుల కొరకు –** ప్రియమైన కర్మయోగుల్లారా! భక్తిలో మన గాయనము జనక మహారాజు రూపంలో జరుగుతూ వచ్చింది. వారికి సెకండులో ముక్తి జీవన్ముక్తి లభించింది. ఇది ఇప్పటి గాయనమే. మహాన్ ఆత్మలమైన మనకు ఇప్పుడు సత్యమైన సద్గురువు లభించారు మరియు వారి నుండి వరదానాల రూపంలో ముక్తి–జీవన్ముక్తి యొక్క ఆధారం లభిస్తుంది.